ప్రతి అక్షరం - ప్రజల కోసం
ప్రజాజ్యోతి
తెలుగు దినపత్రిక
# జర్నలిస్టులు కావలెను
మీకు "రాసే దమ్ముందా...? అయితే రండి...
ఎవరికి కోమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.
- డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పుడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.
నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (అర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను.
నిజామాబాద్ సిటి, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్వాయి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.
www.prajajyothinews.com www.epaperprajajyothinews.com
సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్
నిజామాబాద్ ఉమ్మడి జిల్లా. సెల్: 9059330305



తెలుగు దిన పత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
నిజామాబాద్
శుక్రవారం 05 ఏప్రిల్ 2024 పేజీలు 8

# నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తప్పవు

## అధికారులతో సమీక్షలో జిల్లా ప్రత్యేక అధికారి శరత్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 04:** తాగునీటి సరఫరాలో ఎక్కడ కూడా ప్రజలకు ఏ చిన్నపాటి ఇబ్బంది సైతం తలెత్తకుండా పకడ్బందీగా వ్యవహరించాలని నిజామాబాద్ జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమితులైన రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో గురువారం ఆయన జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి తాగునీటి సరఫరా తీరుతెన్నులపై మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులు, మిషన్ భగీరథ, ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీర్లు, ఎంపీడీఓలతో సమీక్ష నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో తాగునీటి సరఫరా పరిస్థితి గురించి సంబంధిత అధికారులు స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తెచ్చారు.





ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి శరత్ మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి సరఫరా అంశం అత్యంత కీలకమైనదని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా తీరును అనునిత్యం క్షేత్రస్థాయిలో పకడ్బందీగా పర్యవేక్షించాలని సూచించారు. ఎక్కడైనా నీటి ఎద్దడి తలెత్తితే అనుమతుల కోసం వేచి చూడకుండా యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని అన్నారు. అవసరమైన చోట చేతి పంపులు, బోరు మోటార్లు, పైప్ లైన్ ల మరమ్మతులు వంటివి సకాలంలో చేపట్టి

మిగతా 2లో..

## గ్రామస్తుల ఆశీస్సులు ఆ శ్రీరాముడి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలి

### కనుల పండుగగా శ్రీ సీతారామాంజనేయ విగ్రహ ప్రతిష్టాపన మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల గారు



**మాక్లూర్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 04:** నిజామాబాద్ జిల్లాలోని మాక్లూర్ గ్రామంలో నిర్మించిన రామాలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గౌ.శ్రీ గణేష్ బిగా ల గారు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే గౌ.శ్రీ. జీవన్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి గౌ.శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ గార్లు హాజరయ్యారు. మాకూర్ గ్రామంలో మాజీ అర్బన్ ఎమ్మెల్యే గౌ.శ్రీ గణేష్ బిగాల గారి తండ్రి కృష్ణమూర్తి ఆశయం మేరకు రామాలయం గుడి, ప్రభుత్వ పాఠశాల నిర్మాణాన్ని చేపట్టడం జరిగింది. గ్రామస్తుల సహకారంతో , గ్రామపెద్దల సహకారంతో రామాలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం హంపి పీఠాధిపతి శ్రీ సీతా రామాంజనేయ స్వామి నేతృత్వంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం మూడు రోజులపాటు కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గౌ. శ్రీ గణేష్ బిగాల గారు మాట్లాడుతూలి అంగరంగ వైభవంగా హంపి పీఠాధిపతి చేతులమీదుగా విగ్రహ ప్రతిష్టాపన చేయడం సంతోషంగా ఉంది. కొన్ని

మిగతా 2లో..

## వడదెబ్బ నుండి రక్షించుకుందాం గోడ ప్రతుల ఆవిష్కరణ



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 04:** వడదెబ్బ నుండి రక్షించుకుందాం అనే గోడ ప్రజలను జిల్లా పాలనాధికారి గౌరవనీయులు శ్రీ రాజీవ్ గాంధీ హనుమంతు గారు ఆవిష్కరించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీ డాక్టర్ ఎం సుదర్శనం గారు తెలియజేశారు. ఈ సందర్భంగా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ జిల్లాలో రోజురోజుకు పెరిగిపోతున్న వేడి గాలులు వేడి వాతావరణం కారణంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. అదేవిధంగా వైద్యశాఖ సిబ్బంది ఆశా కార్యకర్తలు ఏఎన్ఎం




మిగతా 2లో..

## మందలించారని మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య



**నిజామాబాద్, ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి )** నిజాంసాగర్ మండలకేంద్రానికి చెందిన రాథోడ్ రమేష్ అనే వ్యక్తి 10 సంవత్సరాల క్రితం నిజామాబాదు రోటరీ నగర్ కి చెందిన భార్గవి అనే అమ్మాయిని ప్రేమ వివాహం చేసుకోగా వారికి ఇద్దరు పిల్లలు సంతానం కలరు. ఈ మధ్య కాలంలో రమేష్ భార్య భార్గవి, ఆమె అన్న బాల కృష్ణ , ఆమె తల్లిదండ్రులు కలిసి రమేష్ మానసికంగా బాధ పడేలా అతనితో "నువ్వు బ్రతకడం ఎందుకు, అప్పులు ఎందుకు చేస్తున్నావ్, నువ్వు చచ్చిపో" అని చెప్పి మొన్న బాలకృష్ణ ఇంటిలో జరిగిన ఫంక్షన్ లో రమేష్ ని బాలకృష్ణ కొట్టినాడని, వారి మాటలను, మానసిక బాధను భరించలేక ఈరోజు ఉదయం 3 గంటల ప్రాంతంలో ఇంట్లో ఫ్యాన్ కి చీరతో ఉరి పెట్టుకోగా కొన ఊపిరితో ఉన్న అతడిని ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ చనిపోయాడని, కావున తన తమ్ముని చావుకి కారణమైన భార్గవి, బాలకృష్ణ, వారి తల్లిదండ్రులపై రమేష్ వాళ్ళ అన్న రవి పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని నాలుగవ టౌన్ ఎస్ ఐ. సంజీవ్ తెలిపారు.

## గ్రామస్తుల ఆశీస్సులు ఆ శ్రీరాముడి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలి

(మొదటిపేజీ తరువాయి..)
సంవత్సరాలుగా గుడి నిర్మాణం జరుగుతూనే ఉంది. మా తండ్రిగారు కృష్ణమూర్తి కోరిక మేరకు గ్రామంలో పాఠశాల, వెంకటేశ్వర స్వామి దేవాలయం, రామాలయ దేవాలయాన్ని నిర్మించుకోవడం జరిగింది మా సోదరుడు మహేష్ బిగాల, గ్రామ పెద్దలు, దాతలు ముందుకు రావడం వల్ల ఆలయం పూర్తి చేసుకోవడం జరిగింది... ఈ ఆలయానికి వ్యక్తిగతంగా రూ.40 నుంచి 45 లక్షల వరకు పెట్టడం జరిగింది. గ్రామస్తుల దీవెనలు, ఆ శ్రీరామచంద్రుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ మా కుటుంబం పై ఉండాలని కోరుకుంటున్నా మూడు రోజులపాటు మాక్లూర్ గ్రామంలో కన్నుల పండుగగా శ్రీరాముల వారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. యజ్ఞలు, హెూమాలు, అభిషేకాలు అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు ఈ కార్యక్రమంలో దాతలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ రామకృష్ణ సేవా సమితి కోటగిరి వారి ఆధ్వర్యంలో వివేకానంద కంస్యా విగ్రహం ఏర్పాటు భూమి.




కోటగిరి, ఏప్రిల్ 4, ప్రజా జ్యోతి,
శ్రీ రామకృష్ణ సేవా సమితి కోటగిరి వారి ఆధ్వర్యంలో వివేకానంద కంసా విగ్రహ ఏర్పాటు భూమి పూజ గురువారం ఉదయం 9:30 గంటలకు రామకృష్ణ ధ్యాన మందిరం ముందర వివేకానంద కాంస్య విగ్రహం ఏర్పాటు విషయంలో భూమి పూజ నిర్వహించడం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ రామకృష్ణ మఠం, హైదరాబాద్ స్వామీజీ శ్రీ సంతోష్ మహారాజ్ గారు విచ్చేస్తున్నారు కావున భక్తులందరూ తప్పకుండా ఈ కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు కార్యక్రమం అనంతరము అన్నదాన కార్యక్రమము ప్రసాదం నిర్వహించారు.

## భానుడి ప్రతాపంతో బాలుడు మృతి

నిజామాబాద్ ఏప్రిల్ 4 ( ప్రజా జ్యోతి )
భానుడి ఉగ్రరూపం ఓ బాలుడు బలయ్యాడు ఇందల్వాయి మండలం డొంకల్ తండా కు చెందిన ఐదేళ్ల బాలుడు రామవత్ అఖిల్ గురువారం వడదెబ్బతో మృతి చెందాడు.ఈ విషయాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అధికారులు ధ్రువీకరించారు. గురువారం బాలుడు బడికి వెళ్ళగా అస్వస్థతకు గురయ్యాడు. వాంతులు చేసుకోగా నిజామాబాద్ జి జి హెచ్ కు తరలించారు. అప్పటికే మృతి మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. సూర్య ప్రతాపం కారణంగానే బాలుడు మరణించినట్టు వైద్యులు పేర్కొన్నారు.మరోవైపు గురువారం ఎండలు తీవ్రత రికార్డు నమోదయింది 43 డిగ్రీలు దాటింది ఈ ఘటనలో ఈ ఘటనలో ఆరోగ్యశాఖ అధికారులు అప్రపతం అప్రమత్తమయ్యారు.




# నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తప్పవు

(మొదటిపేజీ తరువాయి..)
నీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. అందుబాటులో ఉన్న అన్ని వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, నీటి ఎద్దడి కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారనే మాటకు తావులేకుండా బాధ్యతాయుతంగా, అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. అవసరమైన చోట వ్యవసాయ బోరుబావులను అద్దెకు తీసుకోవాలని, ఎలాంటి ప్రత్యామ్నాయాలు లేనిపక్షంలో చివరి ప్రయత్నంగా నీటి రవాణా కోసం ట్యాంకర్లను వినియోగించాలని తెలిపారు. అద్దె ట్యాంకర్ల వినియోగం విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, వాటి వినియోగానికి సంబంధించిన పూర్తి వివరాలను స్పష్టమైన ఆధారాలతో రికార్డులలో పొందుపర్చాలని సూచించారు. జిల్లాలోని 33 మండలాల పరిధిలో గల 792 నివాస ప్రాంతాలకు ప్రధానంగా శ్రీరాంసాగర్, సింగూరు నుండి తాగునీటి లభ్యత ఉండగా, పై రెండు జలాశయాల్లోనూ సరిపడా నీటి నిలువలు అందుబాటులో ఉన్నందున తాగునీటి విషయమై ప్రజలు అంతగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రధానంగా మంచి నీటి సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు హితవు పలికారు. మండల ప్రత్యేక అధికారులతో పాటు తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపీఓలతో కూడిన బృందాలను క్లస్టర్ అధికారులుగా నియమిస్తూ క్షేత్ర స్థాయిలో నీటి సరఫరా తీరును అనునిత్యం పర్యవేక్షణ జరపాలని సూచించారు. వాట్సప్ గ్రూప్ లను ఏర్పాటు చేసుకుని మంచి నీటి వ్యవస్థ తీరుతెన్నులను నిశితంగా సమీక్షించుకోవాలని అన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్లుగా నియమించబడిన జిల్లా స్థాయి అధికారులు క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తూ, ఎక్కడైనా లోపాలు గమనించిన వెంటనే వాటిని సరిదిద్దాలని, తాగునీటి వ్యవస్థకు ఇబ్బంది తలెత్తకుండా అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని మార్గనిర్దేశం చేశారు. మంచి నీటి వ్యవస్థ తీరుతెన్నుల నిశిత పరిశీలనకై జిల్లా స్థాయిలో కలెక్టరేట్లో మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా మిషన్ భగీరథ ద్వారా పూర్తి స్థాయిలో నిర్ణీత పరిమాణంలో నీటి సరఫరా జరుగుతోందా లేదా అన్నది మండల అధికారులు, గ్రామ పంచాయతీల కార్యదర్శులు సరిచూసుకోవాలని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేస్తూ ప్రస్తుత వేసవిలో ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి సమస్య తెరపైకి రాకుండా నిబద్ధతతో పని చేయాలని సూచించారు. నీటి సరఫరా విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, తాగునీటి సరఫరా పర్యవేక్షణకై జిల్లా అధికారులను మండల స్పెషల్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. మున్సిపల్ పట్టణాలలో బల్దియాల కమిషనర్లు, గ్రామాలలో గ్రామ పంచాయతీల కార్యదర్శులు పర్యవేక్షణ జరిపేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లాలోని 33 మండలాలు, నాలుగు మున్సిపల్ పట్టణాలలో 792 నివాస ప్రాంతాలు ఉండగా, వాటిలో 37 నివాస ప్రాంతాలలో నీటి కొరతను గుర్తించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంతేకాకుండా ఆయా చోట్ల నీటి సరఫరాకు ఆటంకాలు ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతున్నామని, అవసరమైన చోట బోరు మోటార్లు, హ్యాండ్ పంపులు, ఇతర తాగునీటి వనరులకు మరమ్మతు పనులు జరిపిస్తున్నామని అన్నారు. జిల్లా స్థాయి అధికారులు మారుమూల ప్రాంతాలను సైతం సందర్శిస్తూ ప్రజలతో మమేకమై నీటి సరఫరా తీరుతెన్నుల గురించి వారి ద్వారా క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలని సూచించారు. ప్రస్తుత వేసవి సీజన్ దృష్ట్యా మిషన్ భగీరథ, ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులకు కూడా సెలవులు రద్దు చేస్తున్నామని, ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున ఇప్పటికే ఎంపిడిఓలు, తహసీల్దార్లకు సెలవులు రద్దు చేయబడ్డాయని కలెక్టర్ గుర్తు చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, ట్రైనీ కలెక్టర్ కిరణ్మయి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వడదెబ్బ నుండి రక్షించుకుందాం గోడ ప్రతుల ఆవిష్కరణ

(మొదటిపేజీ తరువాయి..)
సూపర్వైజర్ స్టాఫ్ అంతా కలిసి ప్రజలకు అవగాహన కలిగించాలని రోజువారి గృహ సందర్శనలో భాగంగా ఇంటింటికి వడదెబ్బ వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కలిగించాలన్నారు. ముఖ్యంగా ఎండలో పనిచేసే సాధారణ ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగాజిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం. సుదర్శనం గారు మాట్లాడుతూ ఒరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ ఓఆర్ఎస్ ద్రావణాన్ని ఉపయోగించాలి మరియు నిమ్మరసం మజ్జిగ పండ్ల రసాలు వంటింట్లో తయారు చేసిన పానీయాలను కొద్దిగా ఉప్పు కలిపి త్రాగాలి. పుచ్చకాయ కర్బూజా ఆరెంజ్, ద్రాక్ష పైనాపిల్ దోసకాయ ,కొబ్బరి బొండం, వంటి అధిక నీటి పరిమాణం కలిగి ఉన్న సీజనల్ పండ్లు మరియు కూరగాయలను తినాలన్నారు. సన్నని వదులుగా లేత రంగులో ఉండే కాటన్ వస్త్రాలను ధరించడం మంచిదని తెలియజేశారు. ప్రజలంతాఅప్రమత్తంగా ఉంటూ వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలన్నారు.
వడదెబ్బ లక్షణాలు పెద్దలలో అయోమయం గందరగోళం మరియు ఆందోళన చిరాకు అటాసియా మోర్చా లేదా కోమా.
వేడి ఎరుపు మరియు పొడి చర్మం శరీర ఉష్ణోగ్రత 40 డిగ్రీలు లేదా అంతకంటే ఎక్కువగా మారడం.
తలనొప్పి మైకము మరియు మూర్ఛ.
కండరాల బలహీనత లేదా తిమ్మిరి వికారం మరియు వాంతులు.
హృదయ స్పందన పెరగడం లేదా శ్వాస పెరగడం.
చిన్నపిల్లల్లో వడదెబ్బ లక్షణాలులి
ఆకలి లేకపోవడం, విపరీతమైన చిరాకు.
మూత్ర విసర్జన తగ్గడం.
పొడి నోటీసులేష్మం మరియు కన్నీరు గుంతలు పడిన కళ్ళు.
మగత/ మతిస్థిమితం లేకపోవడం ,మూర్ఛ.
ఏదైనా భాగం నుండి రక్తస్రావం.
ఇతర జాగ్రత్తలు మరియు సూచనలులి
మీ దగ్గరలోని ఆశా కార్యకర్తను లేదా ఏఎన్ఎం ను సంప్రదించండి.
మీ మీ దగ్గరలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించండి.
అధిక శరీర ఉష్ణోగ్రత, అపస్మారక స్థితి, గందరగోళం, చెమటలు పెట్టకపోవడం, ఎవరిలోనైనా కనిపిస్తే 108 కి కాల్ చేయండి అని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ శివశంకర్, ఏవో చందర్, డెమో బి గంగాధర్,దనాగరాజు ,సందీప్ పాల్గొన్నారు.

## ఏప్రిల్ 7 న గిరిజన బంజారా సమావేశం.

***బీ ఆర్ ఎస్, బీజేపీ లు గిరిజనులకు నామినేటెడ్ పోస్టులు కూడా ఇవ్వలేదు.***

నిజామాబాద్ ఏప్రిల్04:( ప్రజా జ్యోతి)
గిరిజన బంజారా సమావేశం ఏర్పాటు చేయనున్నామని గిరిజన అది వాసీ ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలని జిల్లా ఆదివాసీ గిరిజన చైర్మన్ కేతవత్ యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. ఏప్రిల్ 7వ తేదీన బృందావన్ గార్డెన్ లో నిజామాబాద్ జిల్లా పార్లమెంట్ స్థాయి సమీక్ష సమావేశం, జిల్లా ఆదివాసీ గిరిజన సమావేశం ఏర్పాటు చేయనున్నామని అన్నారు.దఅసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైతే కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చామో అట్లాగే పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డి కి మద్దతు ఇచ్చి భారీ మెజారిటీ తో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. జిల్లా నలుమూలల నుంచి ప్రతి ఒక్క గిరిజన బంధువులు హాజరు కావాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లో ఉన్న ఆదివాసీలు, లంబాడా సోదరులు అందరూ పెద్ద ఎత్తున రావాలని పిలుపు నిచ్చారు. అందరం ఏకమై మన సమస్యలు పరిష్కారం దిశగా అడుగులు వేద్దామన్నారు. బీ ఆర్ ఎస్ పార్టీ మోసపూరిత మాటలు చెప్పి గిరిజనులను మీరు చేసింది చాలని, బీజేపీ ని నమ్మే పరిస్థితి లేదని అన్నారు. ఎంపీ అరవింద్ మీరు ఏ ఒక్క గిరిజన తాండకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారని ప్రశ్నించారు. బీ ఆర్ ఎస్ పార్టీ ని నెత్తి మీద మోసిన ఘనత గిరిజనులదని, కానీ వారికి ఎలాంటి లాభం చేయలేదని అన్నారు. బిజెపి పార్టీ కూడా ఏమీ చేయలేదని, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఇందిరా గాంధీ గిరిజనులకు ఇల్లు కట్టించి, లోన్స్ ఇచ్చి, బోర్లు వేయించి గిరిజనులను ఆదుకున్నదని అన్నారు. అలాంటి పార్టీకి మద్దతుగా నిలిచి గెలిపించుకుంటామని అన్నారు. రాష్ట్ర స్థాయి బంజారా సేవ సంఘం కార్య నిర్వాహక అధ్యక్షులు, రాంపూర్ పి ఎ సీ ఎస్ చైర్మన్ తారచంద్ మాట్లాడుతూ.. గిరిజన ఆదివాసీ అధ్వర్యంలో ఐదు నియోజక వర్గాల పరిధిలో అది వాసి గిరిజన సమావేశానికి విచ్చేసి మన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థికి మద్దతు తెలపాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి టి పి సి సి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హందాన్, మానాల మోహన్ రెడ్డి, మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఈరవత్రి అనిల్, అన్వేష్ రెడ్డి తో పాటు బంజారా రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు హాజరుకానున్నారని అన్నారు. ఆదివాసి గిరిజనులు పెద్ద ఎత్తున హాజరై బంజరుల ఐక్యతను చాటాలని అన్నారు. బిజెపి బీఆర్ఎస్ ఎన్నడూ కూడా బంజరుల సమస్యలపై పోరాటలేదని, ఏ ఒక్క తండాకు వెళ్లి మన బాధలు, గాథలు వినలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతి ఇస్తే మన సమస్యలు తీరుతాయని అన్నారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షులు సుభాష్ జాదవ్, మల్కాపూర్ మాజీ సర్పంచ్ ప్రకాష్ నాయక్, రాజు, ఆదివాసీ వైస్ చైర్మన్ బాల్ రాజు నాయక్, ధర్పల్లి మండల అధ్యక్షుడు మంగ్య నాయక్, రూరల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సురేష్ నాయక్, మోపాల్ మండల్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రవీందర్, వినోద్, దాదు రావు పాల్గొన్నారు.

## క్షత్రియ ఇంజనీరింగ్ లో క్యూ స్పైడర్ వారి ప్రాంగణ నియామకాలు..



**ఆర్మూర్(ప్రజాజ్యోతి ఆర్.సి) ఏప్రిల్04:** క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం క్యూ స్పైడర్ హైదరాబాద్ వారి కళాశాల ప్రాంగణ నియమాకాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కళాశాల నాలుగవ సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. క్యూ స్పైడర్ కంపెనీ తరపునుంచి హెచ్ ఆర్ ప్రతినిధులు యామిని శ్రావ్య మరియు ప్రియాంక కోలార్ లు నియామక ప్రక్రియను నిర్వహించారు. తొలి రౌండులో అప్టిట్యూడ్ టెస్ట్ నిర్వహించారు, రెండవ రౌండ్ గ్రూప్ డిస్కషన్, మూడవ రౌండ్ పర్సనల్ ఇంటర్వ్యూ లను నిర్వహించారు. ఈ మూడు రౌండ్లలో విద్యార్థులందరూ తమ ప్రతిభను చాటి చివరికి 22 విద్యార్థులు సెలెక్ట్ కావడం జరిగింది. ఈ నియామక కార్యక్రమంలో కాలేజీ సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ అల్జాపూర్ దేవేందర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్కే పాండే వివిధ విభాగాతిపతులు పాల్గొన్నారు. కళాశాల టిపిఓ సునీల్ గటడి ఈ నియామక ప్రక్రియను సమన్వయ పరిచారు. ఈ ప్రాంగణ నియామకంలో ఎంపికైనటువంటి విద్యార్థిని విద్యార్థులను కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ అభినందించారు.ద

## భారతీయ జనతా గిరిజన మోర్చా (BJGM) నిజామాబాద్ పార్లమెంట్ కన్వీనర్ గా కొర్ర గంగాధర్ @ KG

*నియామక పత్రం అందజేసిన రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి,ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి.*

**ఆర్మూర్(ప్రజాజ్యోతి ఆర్.సి)ఏప్రిల్04:** భారతీయ జనతా గిరిజన మోర్చా (BJGM) నిజామాబాద్ పార్లమెంట్ కన్వీనర్ గా కొర్ర గంగాధర్ ఏ కే.జి ని నియమిస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి మరియు ఆర్మూర్ అసెంబ్లీ శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి గార్లు నియామాక పత్రాన్ని ఆర్మూర్ లోని పార్లమెంటు కార్యాలయము నందు ఇచ్చి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొర్ర గంగాధర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఇచ్చినటువంటి ఈ బాధ్యతను నిస్వార్థంగా నిర్వహించి నిజాయితీతో పార్టీ అభివృద్ధికై కృషి చేస్తూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ ధర్మపురి అరవింద్ గారిని మరోసారి ఎంపీగా గెలిచే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు నూతుల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్ కుమార్, బిజెపి ఆర్మూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి పోల్కం వేణు, పట్టణ ఉపాధ్యక్షులు దుగ్గి విజయ్, బీజేవైఎం ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు కలిగోట ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి ఉదయ్ గౌడ్, ఓబీసీ మోర్చా ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు బాసెట్టి రాజ్ కుమార్, చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ను విడుదల చేయండి

*గత ప్రభుత్వం లాగా కాకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పక్షాన, ప్రజల పక్షాన ఉండాలి*

*ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం PDSU డిమాండ్.*

*పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు ఎం నరేందర్ ఆర్మూర్ ఏరియా అధ్యక్షులు అనిల్ కుమార్ ఆర్డీవో కు వినతి.*



**ఆర్మూర్(ప్రజాజ్యోతి ఆర్.సి)ఏప్రిల్04:** ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఆర్డీవో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు ఏం.నరేందర్, ఆర్మూర్ ఏరియా అధ్యక్షులు అనిల్ కుమార్ లు మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చిన నుండి ఇప్పటివరకు కూడా సరైన విధంగా పేద మధ్యతరగతి విద్యార్థులకు స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ రాక విద్యార్థులకు అనేక అవస్థలకు గురవుతున్నారని పేద మధ్యతరగతి విద్యార్థులకు చదువు కోవడానికి భారంగా అవుతుందని, ఆ కుటుంబాలపై ఆర్థిక భారం పడుతుందని గత ప్రభుత్వం ఉన్న సమయంలో ఎన్నో అనేక ఉద్యమాలు పిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వ్యవహరించి విద్యార్థులను వారి భవిష్యత్తును పణంగా పెట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు సరైన బుద్ధి చెప్పారు. ప్రభుత్వాలు విద్యార్థుల పక్షాన ప్రజల తక్షణ ఉండాలని అన్నారు గత ప్రభుత్వం లాగానే ప్రస్తుత ప్రభుత్వం అదే తోవలో నడుస్తున్న విధానాలను కూడా మీ యొక్క వైఖరిని మార్చుకోవాలని ప్రభుత్వం విద్యా వ్యతిరేక విధానాలకు పాల్పడితే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఉద్యమాల నిర్వహిస్తుందని పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్లను రియంబర్స్మెంట్ ఫెల్లోషిప్ లను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో అధిక నిధులు విద్యారంగానికి కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో మీకు కూడా కేసీఆర్ కు పట్టిన గతే పడుతుందని ప్రజలు లోక్ సభ ఎన్నికల్లో మీకు గుణపాఠం చెప్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి నిఖిల్ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నార.

## ప్రజా సమస్యలను పక్కదారి పట్టించే విధంగా పాలక, ప్రతిపక్ష పార్టీల వైఖరి

*బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్.*



**ఆర్మూర్ (ప్రజాజ్యోతి ఆర్.సి)ఏప్రిల్04:** గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన కాళేశ్వరం, గొర్రెల స్కీం, కార్ రేస్, హైదరాబాద చుట్టుపక్కల భూ కబ్జాలపై విచారణ జరుపుతున్న సమయంలో ఫోన్ ట్యాపింగ్ లో పోలీసులే నేరస్తులుగా బయట పడుతున్న విషయం పెను సంచలనానికి కేంద్రంగా మారిన సందర్భంలో మీడియా, రాజకీయ, సామాజిక ఉద్యమ సంస్థల దృష్టి మళ్ళిందన్నారు. మరోవైపు రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మంత్రులు ఎమ్మెల్యేలు పాలన యంత్రాంగంలో జోక్యం చేసుకునే పరిస్థితి లేనందున జిల్లా కలెక్టర్ లు నేరుగా ప్రజా సమస్యలపై దృష్టి కేంద్రీకరించే విధంగా ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోవాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్–బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,ఎన్నికల కమిషన్ ను కోరారు. ప్రభుత్వం, ప్రతిపక్ష నాయకులు రోజువారీగా నీవు దొంగ అంటే నీవు దొంగ అంటూ పరస్పరం విమర్శల వర్షం కురిపించుకోవడం వల్ల మీడియా ప్రజా సమస్యలపై రిపోర్టింగ్ చేసేందుకు అవకాశం లేకుండా చేస్తున్నాయని దండి వెంకట్ విమర్శించారు. గురువారం ఆర్మూర్ కోర్టు కేసుకు హాజరైన సందర్భంగా విలేకరులకు పంపిన ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఎండల తీవ్రత పెరుగుతున్నవేళా నీటి ఎద్దడి నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని దండి వెంకట్ డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

**రుద్రూర్, ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండలంలోని సులేమాన్ నగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని గురువారం మాజీ ఎమ్మెల్యే, బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులైన వివిధ పార్టీల నాయకులు సుల్తాన్ సాబ్, షాదుల్ సాబ్, డ్రైవర్ ఫారుక్, ఇఫ్తేకార్, లఖన్, డాక్టర్ మోహన్ రావు, తౌర్య నాయక్, గోపి, సాయిలు, నాయకులకు, కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి





సాధారణంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి ఆయన శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎలమంచిలి శ్రీనివాసరావు, ప్రతాప్ సింగ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూరి చంద్రశేఖర్, మండల అధ్యక్షులు అరుణ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు నడిపింటి నగేష్, ఎంపీటీసీ షేక్ గౌస్, మాజీ సర్పంచ్ షేక్ మొహమ్మద్, సీనియర్ నాయకులు గంగారం పటేల్, మహబూబ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మాఖ్దుం, గ్రామ అధ్యక్షులు షేక్ హైమద్, కొండల్వాడి శంకర్ ఖలీల్ ఖాన్, గుడిసె పోశెట్టి, బేగరి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోటగిరి మండల కేంద్రంలో 20 మంది మైనార్టీ యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక.



**కోటగిరి, ఏప్రిల్ 4, ప్రజా జ్యోతి.** కోటగిరి మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షాహిద్ హుస్సేన్ ఇంటిదగ్గర ఎనుగు రవీందర్ రెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ గ్రామ మైనార్టీ సెల్ అధ్యక్షు లు ఎజాస్ హోఖ్కి అవాజ్ యూత్ అధ్యక్షులు వజిత్ ఉపాధ్యక్షులు అఖిల్ యూత్ సభ్యులు వహీద్ సోహెల్ ఇమ్రాన్ ఇలియాస్ అమీర్ 20 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో ఎలమంచిలి శ్రీనివాసరావు, ప్రతాప్ సింగ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షాహిద్, ఎంపీటీసీ కొట్టమ మనోహర్ మాజీ మండల్ కోఆప్షన్ ఎంఏ హకీమ్, వహీద్, మాజీ వైస్ ఎంపీపీ వలెపల్లి శ్రీనివాసరావు, బర్ల మధు, గ్రామ పార్టీ అధ్యక్షులు అయబ్, అఫ్జల్, కప్ప గణేష్, తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఏనుగుల రవీందర్ రెడ్డి కి మాజీ కోఆప్షన్ సభ్యులు ఎం ఏ హకీమ్ ఘన సన్మానం



**కోటగిరి, ఏప్రిల్ 4, ప్రజాజ్యోతి.** కోటగిరి మండల కేంద్రంలో 20 మంది మైనార్టీ యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరే కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు ఎంఏ హకీమ్ బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులు ఏనుగుల రవీందర్ రెడ్డి కి పూల బొకేతో సన్మానించి ఆయన చిత్రపటాన్ని ఆయనకు అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షున్ని సన్మానించిన గౌడ సంఘ ప్రతినిధులు.

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 04:** ఇటీవల నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో గెలుపొందినటువంటి అధ్యక్షులు శ్రీ ఎం. జగన్ మోహన్ గౌడ్ గారిని జిల్లా గౌడ సంఘ ప్రతినిధులు సన్మానించడం జరిగింది. వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఇంకా భవిష్యత్తులో అనేక పదవులు చేపట్టాలని ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. సన్మానించిన వారిలో గోవర్ధన్ గౌడ్, గంగాధర్ గౌడ్, రత్నాకర్ గౌడ్, కిషన్ గౌడ్, కిరణ్ కుమార్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సాయినాథ్ గౌడ్, రాజేందర్ గౌడ్, వెంకట్ గౌడ్, గీతా కార్మిక నాయకులు నాగరాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శి వసంతరావు గారికి కూడా శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

